సిద్దిపేట సంగారెడ్డి మెదక్
మంగళవారం 17-3-2026 పేజీలు : 8

చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ

# న్యాయం అందిస్తాం

### జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 16:
జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీస్ సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు కి నేరుగా విన్నవించుకున్నారు.



4 లో..

# ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం




మెదక్, మార్చి 16 :
యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. మెదక్ జిల్లాలో ఈ నెల చివరి వారంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే విధంగా పౌరసరఫరాల శాఖ అధికా రులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. జిల్లాలో యాసంగిలో లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. వరికోతలకు సమయం అసన్నమ వుతున్న క్రమంలో పౌరసరఫరాల శాఖ ధాన్యం కొనుగోలుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు. మరోవైపు యాసంగిలో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతూ వరి పంటను దక్కించుకునే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో రోజు రోజుకు నీటి మట్టాలు తగ్గిపోవడంతో చివరి దశలో వరి పంటను దక్కించుకోవడానికి నానా కష్టాలు పడుతున్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి సాగునీరు అందక దిగుబడిపై రైతులు అందోళన చెందుతున్నారు. మరోవైపు వడగళ్ల వర్షాలు, తెగుళ్లు పంట దిగుబడిపై ప్రభావం చూపుతుందని రైతులు అందోళనలో ఉన్నారు. జిల్లాలో మార్చి చివరి వారం నుంచి ధాన్యం మార్కెట్‌కు వస్తుందని అందుకు అనుగుణంగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే దిశగా సన్నాహాలు చేస్తున్నారు.

# అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటాం

- కొంపల్లి సర్కిల్ లో అక్రమ నిర్మాణాలపై స్థానికుల ఆందోళన
- సుందర్ ఎడ్యుకేషన్ అకాడమీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఉప్పల సంతోష్ గుప్తా

శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 16:
శివ్వంపేట వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు ఉప్పల సంతోష్ గుప్తా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అక్రమ నిర్మాణాలు..

5 లో..



## వినియోగదారుల హక్కులపై

# విద్యార్థులకు అవగాహన...

**సంగారెడ్డి ఇండియన్ క్రానికల్ కరస్పాండెంట్ మార్చి 16:** సంగారెడ్డి మండలం కులబ్ గూర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల లో సోమవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వినియోగదారుల హక్కుల చట్టాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ సౌజన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జ్ సౌజన్య మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని వినియోగదారుల చట్టాన్ని తెలుసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో కున వేణు, పాఠశాల ప్రధానాచార్యులు ఎం నరసింహ గౌడ్. ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బెల్ట్ షాపులు మూసేయాలి - డంపింగ్ యార్డ్‌కు స్థలం కేటాయించాలి గ్రామ సభ తీర్మానం



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి16:** మండల కేంద్రమైన శివ్వంపేటలో నిర్వహించిన గ్రామసభలో బెల్ట్ షాపులను తొలగించాలని గ్రామస్తులు తీర్మానం చేశారు.గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్లు అధ్యక్షతన,గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభ జరిగింది.గ్రామంలోని ఇండ్ల నుంచి సేకరించిన చెత్తను డంప్ చేసేందుకు ప్రత్యేక స్థలం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్థులు సభ దృష్టికి తీసుకొచ్చారు. మెజర్ పంచాయతీ అయినప్పటికీ ప్రభుత్వ భూమి కొరత కారణంగా పూర్తి స్థాయిలో చెత్త సేకరణ జరగడం లేదని తెలిపారు.డంపింగ్ యార్డ్ లేకపోవడంతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తి గ్రామంలో వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేష్,గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు.గ్రామపంచాయతీకి డంపింగ్ యార్డ్ కోసం వివాదం లేని ప్రభుత్వ భూమిని కేటాయించాలని ఇప్పటికే శివ్వంపేట ఎమ్మార్వో కమలాద్రి చారికి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.అలాగే ఈ విషయాన్ని ఆర్డీవో దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు చెప్పారు. త్వరలో స్థలం కేటాయించకపోతే తాహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.అదేవిధంగా గ్రామంలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని,ఆర్ఎంపీ డాక్టర్లు స్థానికంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామసభలో తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మియ్యాడి ముత్యాలు, పెద్దగోని శ్రీనివాస్ గౌడ్,దానబోయిన కృష్ణ,ఇసారపు రాజు గౌడ్,కొవ్వూరి యాదగిరి,శేరిపల్లి నరేష్,కిషన్, అధికారులు,గ్రామస్తులు జంగం వెంకటేష్,ముద్దగళ్ల లక్ష్మీనరసయ్య, ఇసుగారి అరుణ్,బిజిలిపూర్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల క్షేమం కోసమే భవనాల నిర్మాణం

**-మహిళా సమైక్య భవనాలకు భూమిపూజ -సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్**

**కొల్చారం (ప్రజా జ్యోతి ) మార్చి 16 :** మహిళా సంఘాల సంక్షేమ అభివృద్ధి కోసమే సమైక్య భవనాల నిర్మాణం చేపడుతున్నట్టు సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ స్పష్టం చేశారు. మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామానికి మంజూరైనా రెండు మహిళా సమైక్య భవనాలకు సోమవారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో పోతంశెట్టిపల్లి గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ తో పాటు ఉప సర్పంచ్ గుండు దుర్గాప్రసాద్, ఏఈ మారుతి, వార్డు





మెంబర్లు నాయికోటి మహిపాల్, గొల్ల ఏగొండ, జలగం సంతోష్, బుట్ట శ్రీనివాస్, సగినాల దీవెన, సగినాల యశోద, ఫీల్డ్ అసిస్టెంట్ బోల లక్ష్మీ నర్సమ్మ, సిఏ లు గాండ్ల యాదగిరి, పులబోయిన నర్సింలు, విజయ, గ్రామ ప్రజలు పట్లూరి నవీన్, బసన్న గారి సాయగౌడ్, దాది దుర్గమణి, బుట్ట ప్రసాద్, మల్టీ పర్పస్ వర్కర్స్ జలగం లక్ష్మణ్, మాసాని నవీన్, జలగం దుర్గయ్య తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ప్రతినెలా వేతనాలు ఇవ్వాలి, సమస్యలు పరిష్కారం చేయాలి

**- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్**

**- మున్సిపల్ చైర్మన్ యూనుస్ కి సీఐటీయూ వినతి**



**జహీరాబాద్, మార్చ్ 16(ప్రజా జ్యోతి న్యూస్):** మున్సిపల్ లో పని చేస్తున్న కార్మికులకు ప్రతినెల వేతనాలు ఇవ్వాలని ఇతర సమస్య లను పరిష్కారం చేయాలని, ప్రతి నెల వేతనాలు రాకపోవడంతో కార్మికులు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారని ఇతర సమస్యల పరిష్కారం చేయకపోవడం తో కార్మికులు మనోవేదన గురై పని చేస్తున్నారని అందుకు సమస్యలు పరిష్కారం చేయాలని, ప్రతి నెలా వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ కోరారు. సోమవారం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ చైర్మన్ యూనియన్‌కి సీఐటీయూ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పెర్మనెంట్ చేయకుండా వేతనంతో పాటు సబ్బులు నూనెలు యూనిఫామ్ తదితర సమస్యలు పరిష్కారం చేయకుండా పెద్ద ఎత్తున కార్మికులను ఇబ్బంది పెట్టడం తగదని, మనోవేదనకు గురవుతున్నారని, ప్రతి నెల వేతనాలు ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని అలా చేయడం ద్వారా కార్మికులు ఉత్సాహం గా పనిచేయడానికి వీలుంటుందని అన్నారు. కనీస వేతనం 26,000 పెంచాలని కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన మున్సిపల్ చైర్మన్ యూనుస్ మాట్లాడుతూ ఈ మధ్యనే కౌన్సిల్ ఏర్పడిందని, సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు మోహన్ యశోదమ్మ నరేష్ సురేష్ లక్ష్మణ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అటెండర్ విద్యార్థినిపై లైంగిక దాడి

**నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష**


**ఐదుగురు సాక్షులను విచారించిన న్యాయస్థానం**

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 16:** మెదక్ జిల్లా రేగోడ్ మండలంలో చిన్నారిపై జరిగిన లైంగిక దాడి కేసులో మెదక్ ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న వ్యక్తి జూన్ 2019 లో విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు.నిందితుడు సారా జైపాల్ (25) పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తూ అక్కడ చదువుతున్న విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, విచారణ అనంతరం కోర్టు నిందితుడిని దోషిగా నిర్ధారించింది.ఈ కేసును విచారించిన మెదక్ ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు న్యాయమూర్తి శ్రీమతి ఆర్.ఎం. సుభావల్లి నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు బాధితురాలికి రూ.1 లక్ష పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఈ కేసు ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ ఆఫెన్సెస్ (పోక్సో ) చట్టం -- 2012 కింద విచారణ జరిగింది.ఈ కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. బాలయ్య కేసును సమర్థవంతంగా వాదించి నిందితుడికి శిక్ష పడేలా కీలక పాత్ర పోషించా రు. భరోసా లీగల్ ఆఫీసర్ అడ్వకేట్ కె. శ్వేత బాధితురాలికి మరియు సాక్షులకు న్యాయ సహాయం అందించారు. రేగోడ్ ఎస్ఐ ఎం. కాశినాథ్ కేసు నమోదు చేయగా, సర్కిల్ ఇన్స్పెక్టర్లు కె. రవీందర్ రెడ్డి, ఎం. జార్జ్ దర్యాప్తు నిర్వహించారు. కోర్టు విచారణలో కోర్ట్ లైసోనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, పీసీ జి. కృష్ణ, కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎ. వినోద్ సహకారం అందించారు.పిల్లలపై లైంగిక దాడి అత్యంత ఘోర నేరమని, ముఖ్యంగా పాఠశాలల వంటి సురక్షిత ప్రదేశాల్లో పిల్లలపై నేరాలకు పాల్పడే వారిని చట్టం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని, ఇటువంటి నేరాలకు పాల్పడిన వారిపై చట్టం కఠినంగా వ్యవహరి స్తుందని జిల్లా ఎస్పీ తెలి పారు.




# తూప్రాన్‌లో వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 16 :** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో స్వయంభువుగా వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం భక్తి శ్రద్ధల మధ్య స్వామివారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా తుమ్మెట శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం, మంగళవారం రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జాతర చివరి రోజున ఒగ్గు పూజారులచే ఒగ్గు కథ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తుమ్మెట శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాచారం ఆలయ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మామిళ్ళ కృష్ణ, ప్రింటర్ శ్రీనివాస్, విశ్వరాజ్, కృష్ణ, చంద్రకాంత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన లోనే అభివృద్ధి

**పట్టణ పరిశుభ్రత పై దృష్టి సారించిన పాలకవర్గం**

**చైర్మన్ కానుగు రాధిక, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్**







**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 16**: తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం వారు ప్రతిష్టాత్మంగా చేపట్టుచున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా సోమవారం నాడు వార్డు నంబరు 5,16 మరియు 17 వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్ర మంను నిర్వహించడం జరిగింది. పై ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు , వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ , సంబం ధిత వార్డు కౌన్సిలర్స్ , ఇతర నాయకులు, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , అసిస్టెంట్ ఇంజనీర్ , ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ , శానిటేషన్ సిబ్బంది మరియు వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# దంత ఆరోగ్యమే మహాభాగ్యం

**- మున్సిపల్ చైర్పర్సన్ లక్ష్మిరాజు యాదవ్**





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**: నోటి పరిశుభ్రత పాటించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీరాజు యాదవ్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో సోమవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. మల్లారెడ్డి ఆసుపత్రికి చెందిన డాక్టర్ శశికళ బృందం, గ్రామస్థులకు, విద్యార్థులకు పరీక్షలు చేసి అవగాహన కల్పించారు. వైస్ చైర్మన్ భుచేష్ యాదవ్, ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీనివాస్, కౌన్సిలర్లు మరియు వాలంటీర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మూగజీవాలకు గాలికుంటు టీకాలు

**-సర్పంచ్ రాము యాదవ్**


**మనోహరాబాద్, మార్చ్ 16,( ప్రజా జ్యోతి )**: మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ నూకల రామయాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలో సోమవారం, మూగ జవాలకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. పశు వైద్యాధికారులు గ్రామంలో పశువులకు టీకాలు వేయించారు. మూగజీవాలకు తప్పనిసరి టీకాలు వేయించుకోవాలని గ్రామ సర్పంచ్ రాము యాదవ్ అన్నారు. మూగజీవాలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పశు వైద్యాధికారులకు తెలిపి వెంటనే చికిత్సలు చేయించుకోవాలని గ్రామంలో మూగజీవాలు బాగుండాలని ఆయన కోరారు. ఉప సర్పంచ్ మాధవి వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యుడు ఎల్లమ్మ భాస్కర్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు సత్యనారాయణ గౌడ్, తుడి బాబు, స్కూల్ మాజీ చైర్మన్ జల్లి కుమార్, బద్రి నాగరాజ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గాలివాన ధాటికి ఒక్కసారిగా నేలకొరిగిన భారీ వృక్షం

**తక్షణమే స్పందించిన సర్పంచ్**

**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 16**: తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామ శివారులో గాలి దుమారం తో కూడిన వర్షం కారణంగా భారీ చెట్టు నేలకూలింది. గుండ్రెడ్డిపల్లి నుంచి మల్కాపూర్‌కు వెళ్లే రహదారిపై చెట్టు అడ్డంగా పడిపోవడంతో కొంతసేపు రాకపోకలు నిలిచిపోయాయి. అయితే ఆ సమయంలో అక్కడ వాహనాలు



లేదా ప్రయాణికులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ వెంటనే గ్రామస్తులను సమీకరించి ట్రాక్టర్ సహాయంతో చెట్టును రహదారి నుంచి తొలగించారు. దీంతో రాకపోకలు తిరిగి సాధారణ స్థితికి వచ్చాయి. తక్షణమే స్పందించి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించిన సర్పంచ్ ఆంజనేయులు గౌడ్‌ను స్థానికులు అభినందించారు.

# ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా సఫాయి కార్మికులకు ఘన సన్మానం

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 16:** ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శివ్వంపేట మండలం దంతాన్ పల్లి గ్రామంలో సఫాయి కార్మికులను ఘనంగా సన్మానించారు. గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న సఫాయి కార్మికుల సేవలను గుర్తించి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మమతా నర్సింలు మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సఫాయి కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం వారు కష్టపడి పనిచేస్తున్నారని,వారి సేవలను గుర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో భాగంగా పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని గ్రామ ప్రజలను కూడా



కోరారు. కార్యక్రమంలో సఫాయి కార్మికులకు శాలువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. గ్రామం స్వచ్ఛంగా ఉండేందుకు వారు చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చలో అసెంబ్లీ నేపథ్యంలో అంగన్వాడీ టీచర్ల ముందస్తు అరెస్ట్

**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చి 16:** అంగన్వాడీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం నిర్వహించనున్న చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధమైన అంగన్వాడీ టీచర్లను తూప్రాన్ పట్టణంలో పోలీసులు ముందస్తుగాఅదుపులోకి తీసుకున్నారు. అంగన్వాడీ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు మండలానికి చెందిన టీచర్లు అసెంబ్లీకి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటుండగా, పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి వారిని అడ్డుకున్నారు. ఇందిరా, మనిలా ఆధ్వర్యంలో బయలుదేరిన టీచర్లను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు పోలీసులు తెలిపారు.




# నూతన వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

**-జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు**



**జహీరాబాద్, మార్చ్ 16(ప్రజా జ్యోతి న్యూస్) :** జహీరాబాద్ మండలంలోని ఖాసీంపూర్ గ్రామంలో గొల్ల సుజాత రాజు కుమారుడు, కుమార్తెల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సర్పంచులు మచ్చేందర్, శ్రీనివాస్ రెడ్డి, అరుణ్ కుమార్ మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షులు అమీత్ కుమార్, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు రాజా రమేష్, మండల బిఆర్ఎస్వి అధ్యక్షులు అశోక్, మండల బిఆర్ఎస్ పార్టీ యువత ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ఖాసీం పూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజేందర్ రెడ్డి, అర్జున్ నాయక్ తాండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గులాబ్ సింగ్, దిడిగి ప్రసాద్ పెద్దేముల్ శ్రీకాంత్ రెడ్డి గ్రామస్తులు మల్లేశం శ్రీకాంత్, సురేష్, చంద్రన్న, శంకర్, ప్రసాద్ లక్ష్మణ్, రవి, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 100 పాఠశాలలు తనిఖీ చేసిన జిల్లా అధికారుల బృందం

**జహీరాబాద్, మార్చ్ 16(ప్రజా జ్యోతి న్యూస్):** డిసెంబర్ మొదటి తారీకు నుండి ఇప్పటి వరకు100 ప్రాథమిక పాఠశాలలను ఇన్స్పెక్షన్ పూర్తిచేసి వివిధ మండలాలలోని మండల విద్యా అధికారులకు సమాచారంతో పాటు రిపోర్ట్ అందజేయడం జరిగింది. సోమవారం మనూరు మండలంలోని దోసపల్లి ప్రాథమిక పాఠశాల జిల్లా అధికారుల బృందం జిల్లా నోడల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, జిల్లా టీం అధికారులు వహబోద్దీన్, నిమ్మల కిష్టయ్య తనిఖీ చేయగా, అక్కడికి మనూర్ మండల్ విద్యాధికారి రాజ్ కుమార్ వచ్చి జిల్లా అధికార బృందానికి అభినందనలు తెలియ జేయడం జరిగింది. మనూరు, నాగలిగిద్ద, మొగుడంపల్లి, జహీరాబాద్, ఝరాసంఘం వివిధ మండలాల విద్యాధికారులు రాజ్ కుమార్, నంద కిషోర్, మొహమ్మద్ జాఫర్ అలీ, మాణయ్యా, శ్రీనివాస్ కు వివిధ పాఠశాలల సమాచారంతో పాటు, తనిఖీ రిపోర్ట్ అందజేసి,



వివిధ ప్రాథమిక పాఠశాలల స్థితిగతులను తెలియజేయడం జరిగింది. 100 ప్రాథమిక పాఠశాలలు పూర్తి చేసిన, ఇన్స్పెక్షన్ జిల్లా అధికారుల బృందానికి వివిధ మండలల విద్యాధికారులు అభినందనలు తెలియ జేశారు. జిల్లా ఇన్స్పెక్షన్ టీం కి రేపటి నుండి పాఠశాలలో జాయిన్ కావాల్సిందిగా జిల్లా విద్యాధికారి (డి ఇ ఓ )నుండి ఆదేశాలు రావడం జరిగింది.

## షెడ్యూల్ కులం బస్తీలో నూతన మంచి నీటి బోర్ ప్రారంభించిన సర్పంచ్ శశికళ కృష్ణపూర్

**కల్హే ర్. 16.మార్చి. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మం. క్రిష్ణాపూర్ ఎస్సీ కాలనీలో వేసవి తాగునీటి ఎద్దడిని నివారించేందుకు సర్పంచ్ శశికళ ఆధ్వర్యంలో నూతన బోరును బిగించారు. ఎండలు ముదిరేలోపే ముందస్తు చర్యగా తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దస్తవ రమేష్, వార్డు మెంబర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల చొరవతో తమ నీటి కష్టాలు తీరబోతున్నాయని కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. సర్పంచ్ శశికళ మాట్లాడుతూ వేసవి కాలానికి అనుకూలంగా నీటి వినియోగాన్ని ఉపయోగించుకోవాలని నీటిని వృధా చేయడం మంచిది కాదని నీటి యొక్క వాడకం తక్కువ చేయాలని అలాగే తమ ఇంటి పరిసరాలలో పచ్చదనం పరిశుభ్రత కొరకు చెట్లను నాటాలని జీవితంలో ఏదైనా మంచి



చేయాలంటే కచ్చితంగా చెట్లను నాటాలి భావితరాలకు ఆదర్శవంతంగా నిలవాలి. చెట్లను నాటడం మన కర్తవ్యం అని భావించాలని ప్రతి ఒక్కరు తమ జీవితంలో కనీసం 10 చెట్లు నాటాలని ఆమె తెలిపారు.

## వైభవంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం

**పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్, యం . పద్మ దేవేందర్ రెడ్డి**



**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 16 :** మెదక్ జిల్లా శంకరంపేట ఆర్ మండలం భాగీర్థిపల్లి గ్రామంలో సోమవారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివా రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషా లతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూళ్ల సావిత్రి పోచయ్య , తాజా మాజీ సర్పంచ్ దయాకర్ యాదవ్, మాజీ మండల రైతు సమన్వయ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సర్పంచ్ లు చిలుక నాగరాజు, ఇమ్మడి నరేష్, మండల నాయకులు పూలపల్లి యాదగిరి యాదవ్, మహిపాల్ రెడ్డి, గౌండస్వామి, బందెల ప్రభాకర్, యేమ చంద్రం, పాండు యాదవ్, పోతరాజు రాజు, తదితరులు పాల్గొన్నారు.



## చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందిస్తాం

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**




**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 16:** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీస్ సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు కి నేరుగా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కార చర్యలు తీసుకునేలా సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ఇన్స్పెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అంశాలపై సంబంధిత ఎస్హెచ్ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి, వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని ప్రజలను కోరారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై, ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**రాయికోడ్ మార్చి 16 (ప్రజా జ్యోతి):** మండలంలోని మహ్మదాపూర్––నల్లంపల్లి రహదారిపై సోమవారం



జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. గుర్తుతెలియని వాహనం ఢీకొనడం వల్ల లేదా బైకు స్కిడ్ కావడం వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి వద్ద లభించిన ఆధార్ కార్డు ఆధారంగా అతని వివరాలను సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్ఐ చైతన్య కిరణ్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ఆధ్యాత్మిక వాతావరణంలో మల్లికార్జున స్వామి వార్షికోత్సవాలు

**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చి16:** వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలో



ఉన్న శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో 49వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాలను దర్శించేందుకు మొదటి రోజే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ గణపతి హోమంతో కార్యక్రమాలు ప్రారంభమై భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తాయి. ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలనువిద్యుత్దీపాలతోఆకర్షణీయంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్నప్రసాదం పంపిణీ, తాగునీటి సౌకర్యం, భద్రతా ఏర్పాట్లు వంటి అన్ని సదుపాయాలను సమకూర్చినట్లు నిర్వాహకులు తెలిపారు.

# ప్రజావాణి అర్జీలు స్వీకరణవెంటనే సమస్యలను పరిష్కారానికి మొదలు పెట్టాలి

**నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి**



**కల్హేర్. 16.మార్చి. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలపై అధికారులు వెంటనే చొరవ చూపి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్య క్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పాండు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలోని పలు మండల కేంద్రం నుంచి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వారికి తక్కువ సమయంలో ఎక్కువ సాయం చేస్తామని హామీ ఇచ్చారు ప్రభుత్వం కల్పిస్తున్న మంచి అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి

**- మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్**

**కౌడిపల్లి, ప్రజా జ్యోతి మార్చి 16:** రంజాన్ మాసం సందర్భంగా కౌడిపల్లి మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి, చంద్రం కృష్ణ గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్ష పాటిస్తూ ప్రార్థనలు చేయడం ఎంతో పుణ్యమని వారు పేర్కొన్నారు. సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవం, సామరస్యాన్ని పెంపొందించే ఇలాంటి ఇఫ్తార్ విందులు ఐక్యతను బలోపేతం చేస్తాయని అన్నారు. అన్ని మతాలు పరస్పర గౌరవంతో కలిసి జీవిస్తే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొంటుందని తెలిపారు. అలాగే గ్రామ అభివృద్ధిని చేసుకుందామని అన్నారు. అనంతరం నిరుపేద ముస్లిం సోదరులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్, దేవులపల్లి గ్రామ సర్పంచ్ తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్రవంతి, నాయకులు దుర్గ గౌడ్, పుండరీకం గౌడ్, కొడ శ్రీనివాస్ గుప్తా, వెంకటేష్ గుప్తా, రమేష్ గౌడ్, మంగలి అశోక్, వీరేష్ గౌడ్, కిషోర్ గౌడ్, మజీద్ కమిటీ సభ్యులు మహమ్మద్ హైమద్, పాషా, రసూల్, ఉస్మాన్ పాషా, వార్డు సభ్యులు మక్బుల్, లక్ష్మీ, శరత్ కుమార్, దేవేందర్, మురళి నాయక్, రమేష్ నాయక్, మాధవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

**- రైతు రక్షణ సమితి డిమాండ్**



**శివ్వంపేట ప్రజా జ్యోతి మార్చి 16:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను సమయానికి అమలు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయలేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం యాసంగి పంట నాట్లు వేసి ఇప్పటికే మూడు నెలలు గడిచినా రైతు భరోసా నిధులు ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో జమ కాలేదని తెలిపారు. సాధారణంగా ప్రతి సంవత్సరం యాసంగి పంటకు డిసెంబర్ మొదటి వారంలో, వానాకాలం పంటకు జూన్ మొదటి వారంలో రైతు భరోసా ఒకేసారి రైతుల ఖాతాల్లో జమ చేస్తే రైతులకు నిజమైన సహాయం అందినట్లవుతుందని అన్నారు. కానీ ఈసారి ఆలస్యం కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఒక పంటకు మాత్రమే సాయం చేసి మరో పంటకు ఇవ్వకపోవడం వల్ల రైతులకు పెట్టుబడి నష్టం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం రైతులు ప్రైవేటు అప్పులు తీసుకొని అధిక వడ్డీలకు పంట సాగు చేస్తున్నారని, దీంతో రైతులు మరింత నష్టపోతున్నారని చెప్పారు. ఈ పరిస్థితిని ప్రభుత్వం గుర్తించి రైతులకు తక్షణ సహాయం అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, పంట బీమా, ఎరువులు వంటి హామీలను ప్రభుత్వం సమయానికి అమలు చేస్తేనే రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి మరియు వ్యవసాయ శాఖ మంత్రిని ఆయన కోరారు. రాష్ట్ర రైతుల తరపున మరోసారి ప్రభుత్వానికి గుర్తు చేస్తూ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి డిమాండ్ చేస్తుందని మైసయ్య యాదవ్ తెలిపారు.

# రాష్ట్రంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటాం

**కొంపల్లి సర్కిల్ లో అక్రమ నిర్మాణాలపై స్థానికుల ఆందోళన**

**- సుందర్ ఎడ్యుకేషన్ అకాడమీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఉప్పల సంతోష్ గుప్తా**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 16:** శివ్వంపేట వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు ఉప్పల సంతోష్ గుప్తా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అక్రమ నిర్మాణాలు ఎక్కడ జరిగిన అడ్డుకుంటామని తెలిపారు, అలాగే గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనం అయిన కొంపల్లి సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలు విస్తరిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అని ఆయన గుర్తు చేశారు, ఇప్పటికైనా గ్రేటర్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం, కొంపల్లి మున్సిపాలిటీగా ఉన్న సమయంలోనే అనేక నిర్మాణాలు అనుమతులకు మించి నిర్మించబడ్డాయని, ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకి వచ్చిన తర్వాత కూడా అదే పరిస్థితి కొనసాగుతోందని అంటున్నారు. ముఖ్యంగా జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో నియంత్రణ లేకుండా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా జాతీయ రహదారికి సమీపంలో, ఆవని గార్డెన్స్ పక్కన ఉన్న సుందర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న సుందర్ అకాడమీ భవనం అనుమతులకు విరుద్ధంగా నిర్మించబడిందని స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ భవనానికి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ (OC) లేకుండానే విద్యుత్, నీటి కనెక్షన్లు ఇచ్చారని వారు ఆరోపిస్తున్నారు. ఇదే భవనంపై ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోలేదని స్థానికులు పేర్కొన్నారు. ఆర్‌టీఐ ద్వారా కూడా ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ వివరాలు కోరగా స్పష్టమైన సమాధానం ఇవ్వలేదని తెలిపారు. అలాగే భవనంపై మరొక అంతస్తు నిర్మించి సుమారు 500 మంది విద్యార్థులతో హాస్టల్ కూడా నడుపుతున్నారని, దీనికి సరైన అనుమతులు లేవని స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మరియు ఈ భవనం పురాతన బావి ప్రాంతంలో నిర్మించబడినందున సెల్లార్‌లో తరచూ నీరు చేరుతుందని, వర్షాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని చెప్పారు. ఆ నీటిని మోటార్ల ద్వారా బయటకు పంపుతూ భవనం వినియోగిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో కొంపల్లి డిప్యూటీ కమిషనర్, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్, సైబరాబాద్ కమిషనరేట్ అధికారులు వెంటనే స్పందించి సుందర్ ఎడ్యుకేషన్ అకాడమీపై విచారణ జరిపి అవసరమైతే భవనాన్ని సీజ్ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఇలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా ఉంటాయని ఉప్పల సంతోష్ గుప్త, స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

